

**2లో**

## ఉత్తమ ఉపాధ్యాయులకు చిరు సత్కారం


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

సెప్టెంబర్ : 12 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 212


# మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం తగదు

- పేదల ప్రాణాలతో ముడిపడ్డ ఈ సమస్యను పాలకులు విస్మరించడం దారుణం
- వైకాపా జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ లతో కలిసి మాజి ఎమ్మెల్యే అన్నా వ్యాఖ్యలు



అగ్ని న్యూస్,ఒంగోలు (సెప్టెంబర్ 11): రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ఏర్పాటును పి.పి.పి పేరుతో ప్రైవేట్ వారికి అప్పగించి, ప్రభుత్వం చేతులు దులుపుకోవడం బాధ్యతా రాహిత్యమని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం వైఎస్సార్ సీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు అన్నారు. ఒంగోలు నగరంలో వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు, దర్శిఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద రెడ్డి ,ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ అనాలోచిత,అసమంజస నిర్ణయాన్ని రాంబాబు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల పేదరికం, కరువుతో,తీవ్ర దుర్భిక్షంతో సతమవుతున్న మార్కాపురం పరిసర ప్రాంతాలకు,ప్రజానీకానికి తీవ్ర విఘాతం అవుతుందన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదప్రజల ఆరోగ్యం,వైద్య విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వమే బాధ్యతగా తీసుకొని మెడికల్ కాలేజీల ఏర్పాటు, నిర్మాణం చేపట్టగా ఈ కూటమి ప్రభుత్వం సామాన్య ప్రజల శ్రేయస్సును తుంగలో తొక్కి వ్యాపార ధోరణిలో ఆలోచిస్తుందని విమర్శించారు.ఒక్కో మెడికల్ కళాశాల నిర్మాణం 500 కోట్లతో చేపట్టవచ్చని, ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరిట, పుష్కరాల పేరిట చేసే ఖర్చుతో పోలిస్తే ప్రభుత్వానికి భారం ఏమీ కాదన్నారు.1970లో అప్పటి మూడు జిల్లాల పరిధి వెనుకబడ్డ ప్రాంతాలతో ఏర్పాటైన ప్రకాశం జిల్లా స్వాతంత్ర్యం సాధించి ఎనిమిది దశాబ్దాలైనా అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం పట్ల ప్రేమతో డాక్టర్ వైఎస్సార్ ప్రారంభించిన వెలుగొండ ప్రాజెక్ట్

2లో

## జిల్లా కలెక్టర్ గా రాజా బాబు



- గుంటూరు కు అన్సారియ
- రాష్ట్రంలో 12 జిల్లాల కలెక్టర్లు బదిలీ

అగ్ని న్యూస్, ఒంగోలు (సెప్టెంబర్ 11): రాష్ట్రంలో 12 జిల్లాల కలెక్టర్లు బదిలీ అయ్యారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ గా రాజా బాబు ను నియమించారు. ఇప్పటి వరకు ఇక్కడ కలెక్టర్ గా ఉన్న తమీమ్ అన్సారియ ను గుంటూరు జిల్లా కలెక్టర్ గా బదిలీ చేశారు. అలాగే పార్వతీపురం మన్యం కు ప్రభాకర్ రెడ్డి,విజయ నగరం కు రామ సుందర్ రెడ్డి,ఈస్ట్ గోదావరి కి కీర్తి చేకూరి,

2లో

## వివాదాస్పద ఫ్లెక్సీల పై కఠిన చర్యలు

- ముద్రించిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తాం
- జిల్లా ఎస్పీ దామోదర్ హెచ్చరిక




అగ్ని న్యూస్,ఒంగోలు (సెప్టెంబర్ 11): జిల్లా పోలీసు శాఖ వివాదాస్పద ఫ్లెక్సీల పై కఠిన హెచ్చరికలు జారీ చేసింది.సామాజిక వర్గాలు, మతాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టే విధంగా డిజైన్ చేసిన పోస్టర్లు, ప్లకార్డులు, ఫ్లెక్సీలు నేరంగా పరిగణింప బడతాయని, వాటిని రూపొందించిన డిజైనర్లు, ముద్రణ సంస్థలు, అలాగే వాటిని ప్రోత్సహించే వ్యక్తులపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేస్తూ గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల అయింది. ఇటీవల కొన్ని పోస్టర్లు, ఫ్లెక్సీల లో అసభ్య పదజాలం, వ్యక్తిగత దూషణలు, వర్గాల మధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు గమనించిన నేపథ్యంలో ప్రజా శాంతి భద్రత కాపాడే క్రమంలో కొత్త మార్గదర్శకాలు జారీ చేసినట్లు జిల్లా పోలీసులు వెల్లడించారు.డబ్బుల కోసం విచక్షణ లేకుండా వివాదాస్పద లేదా విద్వేషపూరిత ఫ్లెక్సీలను ముద్రించే వారు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని పోలీసులు హెచ్చరించారు. అలాంటి సంస్థలపై కేసులు నమోదు చేసి, అవసరమైతే ప్రింటింగ్ షాపులను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో ఫ్లెక్సీలను షేర్ చేయడం లేదా వాటిని ప్రోత్సహించడం కూడా నేరంగా పరిగణిస్తామని పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి చర్యలు మతసామరస్యానికి భంగం చేస్తున్నాయన్న కారణంతో సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేసే అవకాశం ఉందన్నారు.యువత, రాజకీయ కార్యకర్తలు, సంఘ సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తమ అభిప్రాయాలను వ్యక్తీకరించే విషయంలో శాంతియుత మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేసారు.సమాజంలో శాంతి, స్థిరత్వం కోసం ప్రజలంతా పోలీసులకు సహకరించాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు చిరు సత్కారం

**మొదటి పేజి తరువాయి ...**

అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 11): మండల కేంద్రం  తర్లుపాడు లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యం సుధాకర్ అధ్యక్షతన తర్లుపాడుమండలంలో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు,పెద్దారవీడు యంఈఓ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఉత్తమ అవార్డు గ్రహీతలు కె బ్రహ్మనందం తర్లుపాడు జడ్పిహెచ్ ఎస్, పఠాన్ రెహ్మాన్ ఖాన్ జడ్పిహెచ్ ఎస్ తుమ్మలచెరువు,చేగిరెడ్డి రామిరెడ్డి ఎల్ హెచ్ ఎస్ తర్లుపాడు, పెరుమాళ్ళ కోటిమోహన్ జడ్పిహెచ్ ఎస్ చెన్నారెడ్డి పల్లి,వి లక్ష్మీ కుమారి జడ్పి హెచ్ ఎస్ కేజీ పాడు,జి రవికుమార్ జడ్పి హెచ్ ఎస్ తాడివారిపల్లి,కె నరసింహులు  జడ్పి హెచ్ ఎస్ నాగేళ్ళముదుపు, పి సంధిప్తి కెజిబివి కెజిపాడు,కె మురళి మోహన్ జడ్పి హెచ్ ఎస్ మీర్జపేట, జి రాజగోపాల్ జడ్పిహెచ్ ఎస్ పోతలపాడు, పాఠశాలల ఉత్తమ అవార్డు గ్రహిత ఉపాధ్యాయులకు అవార్డు తో ,మెమంటో తో, శాలువాతో ,పూల మాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గురువు యొక్క గొప్పతనాన్ని విద్యార్థులు అన్ని రంగాలలో రాణించెందుకు నిస్వార్ధంగా అందిస్తున్న జ్ఞాన బోధన గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం తగదు

**మొదటి పేజి తరువాయి ...**

నిర్మాణానికి, మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిచ్చి నిధులు విడుదల చేసిందని అన్నా రాంబాబు గుర్తు చేశారు. జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, ప్రజలను వంచన చేయడమే లక్ష్యంగా ముందుకు పోతుంది అని విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేయడం లో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.

## జిల్లా కలెక్టర్ గా రాజా బాబు

**మొదటి పేజి తరువాయి ...**

పల్నాడు కు కృతిక శుక్లా,బాపట్ల కు వినోద్ కుమార్, నెల్లూరు కు హిమాన్షు శుక్లా, అన్నమయ్య కు నిషాంత్ కుమార్,కర్నూలు కు డాక్టర్ ఎ. సిరి,అనంతపురం కు ఓ.ఆనంద్,సత్య సాయి కి శ్యాంప్రసాద్ లను నియమించారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## భ్రామరీ పుష్పవనంలో బిల్వ మొక్కలు నాటే కార్యక్రమం



అగ్నిన్యూస్,శ్రీశైలం(సెప్టెంబర్11): పర్యావరణ పరిరక్షణకు క్షేత్రాన్ని మరింతగా సుందరీకరించేందుకు శ్రీశైల క్షేత్ర పరిధిలో పలుచోట్ల విస్తృతంగా మొక్కలు నాటడం జరుగుతుందని కార్య నిర్వహణ అధికారి యం. శ్రీనివాసరావు అన్నారు. క్షేత్రంలో మరింత ఆధ్యాత్మిక వాతావరణన్ని కల్పించేందుకు మొత్తం మొక్కలలో 30% దేవత మొక్కలను నాటడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గురువారం భ్రామరీ పుష్పవనంలో బిల్వ మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే భ్రామరీ పుష్పవనంలో మహా బిల్వం మొక్కలు పెంచబడు తున్నాయని, ప్రస్తుతం 2000 మొక్కలను నాటడం జరుగుతుందన్నారు. ఈ రెండు వేల బిల్వం మొక్కలను విరాళంగా అందజేసిన నెల్లూరుకు చెందిన ఎన్ డి ఆర్ గ్రూప్ చైర్మన్ ఎన్ ఆదికేశవులు రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ వర్షాకాలం ముగిసేలోపు  కనీసం 5000 మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఇప్పటికే పలు చోట్ల 3 వేల మొక్కలు నాటడం జరిగిందన్నారు. పలు చోట్ల దేవత వృక్షాలు, నీడనిచ్చే మొక్కలు, ఉద్యానవనాలతో పూల చెట్లు సుందరీ కరణ మొక్కలు నాటే విధంగా సమగ్ర విధానాన్ని రూపొందించడం జరిగిందన్నారు. దేవతా వృక్షాలలో బిల్వం, కదంబం ,రుద్రాక్ష, తెల్లమద్ది, ఉసిరి, రావి, మేడి, వేప మొదలైన వృక్షాలు నాటపడుతున్నాయని తెలిపారు. పలు పార్కింగ్ ప్రదేశాలు, ఆరు బయట ప్రదేశాలు మొదలైన చోట్ల నీడనిచ్చే చెట్లు కూడా నాటడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా నాటిన చెట్ల సంరక్షణ పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. క్రమం తప్పకుండా మొక్కలకు నీళ్లు పోస్తూ ఉండాలనీ, ఆరు బయట ప్రదేశాలు రహదారులకు ఇరువైపులా నాటబడుతున్న మొక్కలకు తప్పక  మొక్కల రక్షణ కవచాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఈ మొక్కలు నాటే కార్యక్రమం దాత ఆది కేశవులు రెడ్డి మాట్లాడుతూ స్వామివారి నిత్య కైంకర్యానికి వినియోగించేందుకు వీలుగా మొత్తం 2000 బిల్వ మొక్కలను దేవస్థానానికి విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనాధికారి ఎస్ లోకేష్ ఉద్యానవన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవి విద్యార్థినులకు కంటి పరీక్షలు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్11): కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయంలో  జాతీయ ఆంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా  కేజీబీవీ ప్రిన్సిపాల్ సాదం. తిరుమల దేవి పర్యవేక్షణ లో యర్రగొండపాలెం ఆప్తాల్మిక్ ఆఫీసర్ బి. శ్రీనివాస్ గౌడ్   ఆధ్వర్యంలో 262 మంది విద్యార్థులుకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ  అన్నీ అవయవాలలో నేత్రాలు ప్రధానం కాబట్టి ప్రతి ఒక్కరూ కళ్ళను జాగ్రత్త కాపాడుకోవాలని తెలిపారు. కంటి చూపుకు ఆకుకూరలు,కూరగాయలు ఆహారంగా తీసుకోవాలన్నారు. కళ్ళలో నలకలు పడినప్పుడు కళ్ళను నలపరాదని, చల్లని నీటితో కడగాలని, దుమ్ము, ధూళి పడకుండా చూసుకోవాలని, వెంటనే వైద్యులను సంప్రదించి కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో కేజీబీవీ ఉపాధ్యాయ సిబ్బంది సునంద, జ్యోతి ఫ్లారెన్స్,  మస్తాన్ బీ మేరీ సుజాత, సక్కుబాయి గురవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు



### ఏ డి ఏ బాలాజీ నాయక్

అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్11): నకిలీ పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని ఏ డి ఏ బాలాజీ నాయక్ తెలిపారు.మండలంలో ఉన్న సుధా ఏజెన్సీ షాపుకు అకస్మాత్తుగా వెళ్లి తనిఖీ చేశారు. ఈ తనిఖీలు పురుగు మందు షాపులను పరిశీలించి అక్కడున్న రిజిస్టర్లు, బిల్లు బుక్కులు పరిశీలించారు.మూడు పురుగు మందులను తీసుకొని ల్యాబ్ కి పంపించడం జరిగింది. ఏమైనా నకిలీ మందులు గాని అమ్మితే తక్షణమే కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ తనిఖీలు ఏ డి ఏ బాలాజీ నాయక్ తో పాటు టెక్నికల్ ఏవో ప్రసన్న రంగ లక్ష్మి, మార్కాపురం మండల వ్యవసాయ అధికారిని కె బుజ్జి బాయి, తర్లుపాడు మండల వ్యవసాయ అధికారిని జోష్ణ దేవి లు పాల్గొనడం జరిగింది.

## కిడ్నీ ఫెయిల్ బాధితురాలికి ఎస్ సేవా ఫౌండేషన్ చేయూత



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్11): కిడ్నీ ఫెయిల్ అయి అనారోగ్యంతో ఉన్న బాధితురాలికి ఎస్ సేవా ఫౌండేషన్ హైదరాబాద్ వారి చేయూత అందించారు.పట్టణము నందలి బస్టాండు నకు సమీపంలో గల మసీదు లైన్ మొదలులో షేక్ మస్తాన్ అనే వ్యక్తి చాలా రోజుల నుండి టీ వ్యాపారం చేయుచున్నాడు. గత కొద్ది కాలంగా అతని భార్యకు గుంటూరు హాస్పిటల్ నందు డయాలసిస్ చెయించుచున్నాడు.ఇతడు కడుపేదవాడు. కేవలం టీ వ్యాపారం వల్ల మాత్రమే జీవనం సాగిస్తున్నాడు . చిరపరిచితుడు.ఎర్రగొండపాలెం 1977 -79లో ఇంటర్మీడియట్ చదివిన యం ఏ బేగ్ ప్రస్తుతం హైదరాబాద్ నందు ఎస్ సేవా ఫౌండేషన్ గా జి శ్రీను, సిహెచ్ చెన్నయ్య, షేక్ మునీర్, ఎం సలీం బెగ్, ఎం. సల్మాన్ బేగ్ మొదలగు 20 మంది సభ్యులతో కలిసి ఏర్పాటయి హైదరాబాద్ నందు ఎందరో అనాథలకు, పాఠశాలలోని వివిధ విద్యార్థులకు నెలకు మూడు నాలుగు పర్యాయములు విరాళం అందిస్తూ తమ సహాయాన్ని చాటుతున్నారు. యం ఏ బేగ్ ఎర్రగొండపాలెము లోని మస్తాన్ వలి భార్యకు కిడ్నీ ఫెయిల్ అయి ప్రస్తుతం గుంటూరు హాస్పిటల్ నందు డయాలసిస్ చేయించు కొంటున్నట్లు తెలుసుకొని హైదరాబాద్ లోని వారియొక్క ఎస్ సేవా ఫౌండేషన్ తరపున 10,000 లను యర్రగొండపాలెం లోని తనమిత్రుల ద్వారా మస్తాన్ వలికి తనభార్య వైద్య ఖర్చుల నిమిత్తం ఆందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి బాధితులకు స్థానిక, స్థానికేతర స్వచ్ఛంద సంస్థలు తమ సహాయ సహకారములను కూడా అందించ వలసినదిగా కోరారు.

## అటవీ అమరవీరులకు ఘన నివాళులు



అగ్నిన్యూస్,మార్కాపురం (సెప్టెంబర్11):జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మార్కాపురం డి డీ పీ టి సందీప్ కృపాకర్ గుండాల డి డీ పీ టి కాంప్లెక్స్ అమరవీరుల స్తూపం వద్ద పుష్ప గుచ్ఛంలు ఉంచి విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి స్మగ్లర్ల చేతిలో దురదృష్టవశాత్తు మరణించిన అటవీ సిబ్బంది కి ఘనంగా నివాళులు అర్పించారు. మార్కాపూర్ అటవీ సిబ్బంది అమరవీరుల సేవలను ఆదర్శముగా తీసుకొని తొందరపాటు లేకుండా అధికారుల ఆదేశాములతో ఒకరిగా కాకుండా గ్రూపుగా వెళ్లి సమస్య వచ్చినపుడు ప్రణాళికతో నడుచుకొని చట్టప్రకారంగా చర్యలు తీసుకోవాలి. ప్రాణాలు చాలా విలువైనవని, తన మీద ఆధారపడిన కుటుంబాన్ని గుర్తుంచుకొని జాగ్రత్తగా విధులను నిర్వహించాలని ఎవరు తొందరపాటు పనులు చేయకుండా ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని హితవు పలికారు. సిబ్బంది ఎదుర్కొనే సమస్యలు అన్ని నా దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎఫ్ఆర్ఓ ఎస్ పిచ్చి రెడ్డి, డివైఆర్ఓ లు జి. నాగరాజు, ఎం ప్రసాద్ రెడ్డి, మార్కాపూర్ రేంజ్ సిబ్బంది, మార్కాపూర్ డివిజన్ మినిస్ట్రియల్ స్టాఫ్ పాల్గొన్నారు.




## యూరియా ఎక్కువగా వాడితే అనర్థాలు

### - రైతులకి అవగాహన కార్యక్రమం

అగ్ని న్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్ 11): జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు పెద్దారవీడు మండలం లోని దేవరాజుగట్టు, గొబ్బూరు గ్రామాలలో తహసీల్దార్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో యూరియా అధికంగా వాడితే కలిగే అనర్థాల గురించి రైతులకి అవగాహన కల్పించారు. రైతులకి అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదని, అవసరమైన వారు మాత్రమే కొనుగోలు చేయాలనీ, వచ్చే రబి సీజన్ కోసం ముందస్తు గా కొనుగోలు చేసి భద్ర పరచు కోవద్దని రైతులని కోరారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు యూరియా ఎక్కువగా వాడితే పంటలు పచ్చగా పెరిగి, సున్నితం గా మారటం వల్ల చీడ పీడలు త్వరగా సోకుతాయని, శాస్త్ర వేత్తలు నిర్దేశించిన మోతాదులో మాత్రమే వినియోగించాలని కోరారు. యూరియా బదులు గా నానో యూరియా 500 మి.లీ ఎకరాకి వాడొచ్చని తెలిపారు. దీనివల్ల నేల కాలుష్యం కాదని మొక్కలు కూడా పైన పిచికారీ చేయటం వల్ల త్వరగా పీల్చుకొంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాస రెడ్డి , దేవరాజుగట్టు ఎంపీటీసీ సభ్యులు గొబ్బూరు సర్పంచ్ ఆది నారాయణ, ఆర్ ఐ గోపి, రైతు సేవా కేంద్ర సిబ్బంది రాధ, హైమావతి రైతులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు శిక్ష




అగ్ని న్యూస్, ఒంగోలు (సెప్టెంబర్ 11): బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.15 వేలు జరిమానాను ఒంగోలు పోక్సో కోర్టు బుధవారం విధించిందని జిల్లా ఎస్పీ దామోదర్ మీడియాకు తెలిపారు. 2022 వ సంవత్సరంలో కొమరోలు మండలానికి చెందిన మైనర్ బాలిక ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఇంట్లో ఎవరూ లేరు సమయాన్ని చూసి బాలిక నోరు మూసి ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించాడు.బాలిక తల్లి గమనించి కేకలువేయడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు.తర్వాత బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు పూర్తి సాక్ష్యాదారాలను కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి నిందితుడికి జరిమానా, జైలు శిక్ష విధించినట్లు ఎస్పీ తెలిపారు.

## దయ్యాల పెద్దక్క ను పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 11): ఒంగోలు టౌన్ చైతన్య కార్డియాక్ సెంటర్ నందు రామచంద్రపురం గ్రామ సర్పంచ్ దయ్యాల నాద గురు బ్రహ్మం మాతృమూర్తి పెద్దక్క హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పెద్దక్క ని పరామర్శించి డాక్టర్ లను మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది.

## యాదవ మహా సంఘం ఆధ్వర్యంలో శ్రీను నాయక్ కు ఘన సన్మానం



అగ్ని న్యూస్, చిలకలూరిపేట (సెప్టెంబర్ 11): గిరిజన సంక్షేమ కమిటీకి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైన శ్రీను నాయక్ కు యాదవ మహా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.గురువారం సాయంత్రం చిలకలూరిపేట వెంకట కోటయ్య అతిథి గృహంలో జరిగిన అభినందన సభలో భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ గిరిజన సంక్షేమ కమిటీకి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైన శ్రీను నాయక్ కు జాతీయ అఖిలభారత యాదవ మహా సంఘం సెక్రటరీ జనరల్ ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న మద్దుల వెంకట కోట యాదవ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది.చిలకలూరిపేట కాకుండా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజనుల యొక్క సంక్షేమం చేయడానికి చూడటానికి శ్రీను నాయక్ ఈ పదవిని ఆ పార్టీ ఇచ్చినందుకు పార్టీ పెద్దలకు అభినందనలు తెలియజేస్తున్నానని, గత 17 సంవత్సరాలుగా శ్రీను నాయక్ చిలకలూరిపేట ప్రాంతంలోనే కాక వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద బడుగు బలహీన వర్గాల యొక్క అభ్యున్నతి కోసం తనతో పాటు నడుస్తున్నారని వివిధ కులాల మతాల యొక్క ఐకమత్యాన్ని సాధించి ఆయా వర్గాల ఉన్నతి కోసం సమస్యల పరిష్కారం కోసం తనతో పాటు వెన్నంటి ఉన్నారని మద్దుల తెలియజేశారు. వివిధ హోదాల్లో సిపిఐ పార్టీలో పనిచేసినప్పటికీ కూడా శ్రీను నాయక్ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం తన శాయశక్తుల పోరాటాలు చేశారని అన్నారు.అన్నార్తులకు ఆపదలో ఉన్న వారికి తన వంతు సహాయ సహకారాలు అందించడంతోపాటు అండగా ఉంటూ వారికి ఏదైనా ఆర్థికపరమైన ఇబ్బందులు కలిగినా సామాజిక పరమైన ఇబ్బందులు కలిగినా తన దగ్గరికి తీసుకొని వచ్చి చర్చించిన పిమ్మట స్థానికంగా చిలకలూరిపేటలో ఉన్నటువంటి వివిధ ఎస్సీ ,ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల యొక్క చిరు సమావేశం నిర్వహించి సంబంధిత బాధితులకు సహాయం అందజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.బీసీ వర్గాల వారికి ఉన్నటువంటి సంపన్న శ్రేణి సర్టిఫికెట్ జారీ విషయంలో ఈ ప్రాంత అధికారులు ఎవరైనా అవగాహన లేని తో సంపన్న కాదు అని సర్టిఫికెట్ ఇవ్వడంలో అలసత్వం వహించిన ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిన తామందరం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమాఖ్య ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు అవగాహన కల్పించి బాధితులకు అండగా నిలిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అందులో తనతో పాటు శ్రీను నాయక్ చేసినటువంటి కృషి ఈ ప్రాంత బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు తెలియంది కాదని మదద్దల తెలిపారు.అనేక మార్లు ఆయా వర్గాల యొక్క ఇబ్బందులను గమనిస్తూ ముందుకు సాగుతున్నామని సమసమాజ నిర్మాణంలో తమ వంతు కర్తవ్యం గా మా కమిటీ సభ్యులందరూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భవిష్యత్తులో కూడా మా ఐక్యవేదికలో ఉన్నటువంటి సభ్యులందరూ కూడా ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరుకుంటూ అటువంటి వారందరికీ కూడా మా ఐక్యవేదిక పూర్తిగా అండగా ఉంటుందని మద్దుల వెంకట కోటయ్య యాదవ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జరిగినటువంటి సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్, చిలకలూరిపేట ప్రాంత ఐక్యవేదిక అధ్యక్షులు నగేష్, రాష్ట్ర  బీసీ నాయకులు కొంద్రముట్ల నాగేశ్వరరావు, లతోపాటు అనేకమంది ఐక్యవేదిక సభ్యులు పాల్గొని శ్రీను నాయక్ ఘన సన్మానం నిర్వహించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలి : ఎంఈవో



అగ్ని న్యూస్,కంభం (సెప్టెంబర్ 11): మండలంలోని నర్సిరెడ్డిపల్లి (ఎన్ఆర్) తురిమెళ్ళ ప్రాథమిక, యూపీ తురిమెళ్ల,చిన్నకంభం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను గురువారం ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, మొయినుద్దీన్, శ్రీనివాసులు, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల వసతులు,సౌకర్యాలు,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను,మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో నిర్వహించిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొనిపాఠశాల అభివృద్ధిపై తల్లిదండ్రులతో చర్చించారు. పాఠశాల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం తప్పనిసరంటూ బాధ్యతలను గుర్తుచేశారు. పాఠశాలల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సుభద్ర ,మాజీ సర్పంచ్ వీరమ్మ, పేరెంట్స్ కమిటీ చైర్మన్స్, సిఆర్పి అనురాధ, ప్రధానోపాధ్యాయులు సిహెచ్. భాస్కర్ నాయుడు , లంకా.నరసింహారావు, ఎస్కె. మౌలాలి, రహమత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గాలిముట్టి రమేష్ ను పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్నిన్యూస్,మార్కాపురం (సెప్టెంబర్11): ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు పొదిలి మండలం అక్కచెరువు గ్రామానికి చెందిన గాలిముట్టి రమేష్ కు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదం జరిగింది. హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు రమేష్ ను పరామర్శించి డాక్టర్ లకు మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది.




## ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా 15 రోజులపాటు సేవా కార్యక్రమాలు



అగ్నిన్యూస్,మార్కాపురం (సెప్టెంబర్11): ఈనెల 17న ప్రధాని నరేంద్ర మోడీ జన్మ దిన వేడుకలు పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకని 15 రోజులపాటు నిర్వహించనున్నట్లు మార్కాపురం భారతీయ జనతా పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక బీజేపీ కార్యాలయంలో సేవా కార్యక్రమాలు యోజన కోసం  సమావేశం జరిగింది. 17వ తేదీ భారీ ఎత్తున మోడీ పుట్టినరోజు వేడుకలు నిర్వహించాలని రక్తదాన కార్యక్రమాలు, కేక్ కటింగ్ లు, స్వచ్ఛభారత్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని తీర్మానించడం జరిగినది.

## కొనకనమిట్ల రెవెన్యూ అధికారుల అక్రమ ఆన్లైన్ మాయాజాలం



జిల్లా కలెక్టరు వారి కార్యాలయము, ప్రకాశం జిల్లా :: ఒంగోలు.
PGRS లో ఇచ్చిన అర్జీలకు రశీదు
నెం : 845 తేది : ..........
1. అర్జీదారు పేరు :
2. తండ్రి / భర్త పేరు :
3. ఫిర్యాదు వివరణ : Online
4. అర్జీ పంపబడిన అధికారి : RDO
సంతకము.

జిల్లా కలెక్టరు వారి కార్యాలయము, ప్రకాశం జిల్లా :: ఒంగోలు.
మీకోసం లో ఇచ్చిన అర్జీలకు రశీదు
నెం : 1744 తేది : 23.9.24
1. అర్జీదారు పేరు :
2. తండ్రి / భర్త పేరు :
3. ఫిర్యాదు వివరణ :
4. అర్జీ పంపబడిన అధికారి : Tah.
సంతకము.

జిల్లా కలెక్టరు వారి కార్యాలయము, ప్రకాశం జిల్లా :: ఒంగోలు.
మీకోసం లో ఇచ్చిన అర్జీలకు రశీదు
నెం : 1745 తేది : 23.9.24
1. అర్జీదారు పేరు :
2. తండ్రి / భర్త పేరు :
3. ఫిర్యాదు వివరణ :
4. అర్జీ పంపబడిన అధికారి : Tah.

అగ్నిన్యూస్,కొనకనమిట్ల(సెప్టెంబర్11):మండలంలోని నాగరాజుకుంటకు చెందిన జిల్లెళ్ల నాగిరెడ్డి అనే రైతుకు చెందిన2 ఎకరాల మేర భూమిని రెండు దఫాలుగా వేరొక వ్యక్తి పేరుతో కొనకనమిట్ల రెవెన్యూ అధికారులు ఆన్లైన్ చేసారు.పెంపుడు తల్లి రాసిన రిజిస్టర్డ్ వీలునామా ద్వారా జిల్లెళ్ల నాగిరెడ్డి కి సంక్రమించిన ఆస్తిలో ముందుగా ఒక ఎకరా మేర పొలాన్ని నాగిరెడ్డి పేరుతో ఉన్న ఆన్లైన్ ను తొలగించి అక్రమంగా వేరొక వ్యక్తితో కుమ్మక్కై అతని పేరుతో అక్రమ ఆన్లైన్ చేసి రిజిస్ట్రేషన్ జరిగేలా, మరొకరికి అమ్ముకునేలా కొనకనమిట్ల రెవెన్యూ అధికారులు సహకరించారు.ఆన్లైన్ చేసిన భూమిని మరొక వ్యక్తికి అమ్ముకుని రిజిస్ట్రేషన్ చేసిన నాగిరెడ్డి పొలాన్ని వ్యక్తి ఆన్లైన్ చేయించుకున్నాడు.దీంతో విషయం తెలుసుకున్న రైతు నాగిరెడ్డి కొనకనమిట్ల రెవెన్యూ అధికారులపై జిల్లా కలెక్టర్ కి పలుసార్లు గ్రీవెన్స్ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు.కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన తర్వాత నాగిరెడ్డి కి చెందిన మరో ఎకరా పొలాన్ని తిరిగి ముందు ఎకరా భూమిని రిజిస్టర్ చేయించుకుని ఆన్లైన్ ఎక్కించుకున్న మరొక వ్యక్తి పేరుతో కొనకనమిట్ల రెవెన్యూ అధికారులు అక్రమఆన్లైన్ చేశారు.జిల్లా కలెక్టర్ కి పలుమార్లు ఫిర్యాదులు చేసినా నాగిరెడ్డి భూమిని మాత్రం ప్రస్తుత రెవెన్యూ అధికారులునేటివరకు అక్రమ ఆన్లైన్ తొలగించకుండా, అక్రమ ఆన్లైన్ చేయించుకున్న వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధిత నాగరాజుకుంటకు చెందిన అసలు భూ యజమాని రైతు జిల్లెళ్ల నాగిరెడ్డి వాపోతున్నారు.నాగిరెడ్డి భూమిని వేరొకరికి అక్రమంగా ఆన్లైన్ చేసిన ఆ తహశీల్దార్ విఆర్వో లు ఎవరు? ఈ వ్యవహారం లో బాద్యులైన రెవెన్యూ అధికారులపై జిల్లా కలెక్టర్ ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.



# పేదలకు ఉచిత వైద్యమే ధ్యేయం




అగ్ని న్యూస్, కనిగిరి (సెప్టెంబర్ 11): పేదలకు ఉచిత వైద్యం అందించటమే ముఖ్య ధ్యేయమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి పట్టణంలోని 11 వ వార్డు దేవాంగ నగర్ నందు సుమారు కోటి 40 లక్షల తో నిర్మించుచున్న అర్బన్ హెల్త్ సెంటర్ ను గురువారం మున్సిపల్ చైర్మన్ పరిశీలించి నాణ్యత లోప రహితంగా పనులు త్వరగా  పూర్తి చేయాలని సూచించారు. త్వరలో స్థానిక శాసనసభ్యుల చేతులమీదుగా ప్రారంభించే విధంగా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా నిర్మించే అర్బన్ హెల్త్ సెంటర్ ఈ ప్రాంత పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని చాలా కాలంగా పేద ప్రజలు ఎదురుచూస్తున్నారని కావున అర్బన్ హెల్త్ సెంటర్ ప్రజలకు దేవుడిచ్చిన వరంలా భావించాలన్నారు. ఈ ప్రాంతం పూర్తిగా పేద ప్రాంతం కావున ఈ ప్రాంతం లో అర్బన్ హెల్త్ సెంటర్ చాలా అవసరమని ఆ అవసరాన్ని గుర్తించి అప్పటి ప్రభుత్వంలో సుమారు కోటి రూపాయల వ్యయంతో రెండు ఆరోగ్య కేంద్రాలను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేద ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆరోగ్య వంతులుగా  మారుతారని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. ఈ యొక్క ఆరోగ్య కేంద్రంతో పాటు ఇందిర కాలనీ లో మరో ఆరోగ్య కేంద్ర పనులు జరుగుతున్నాయని దాన్ని కూడా త్వరలో ప్రారంభించి ఆ ప్రాంత ప్రజలకు ఆరోగ్యపరంగా అన్ని రకాల సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ మాధవరావు, ఏమినిటీస్ కార్యదర్శి షంషీర్,వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫుద్దీన్,కాంట్రాక్టర్లు అహ్మద్ స్థానిక నాయకులు రసూల్,  నారాయణ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







RK అగ్నిన్యూస్ The Power Of Truth
12 శుక్రవారం , సెప్టెంబర్ 2025

# హామీలు విస్మరించడమే చంద్రబాబు నైజం




ఎన్నికల ముందు అలవి మాలిన హామీలు ఇవ్వడం,అధికారంలోకి రాగానే విస్మరించడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ధ్వజమెత్తారు. పామూరు మండలం మార్కాండపురం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి అధ్యక్షతన,బీవీ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ –మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల సమయంలో వందలాది హామీలిచ్చి ఒకటి అరా అరకొరగా హామీలు చేసి అన్ని హామీలు అమలు చేశామని గొప్పలు చెప్పుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజలు నమ్మిన ప్రతిసారి వారిని నిలువునా మోసం చేయడం చంద్రబాబుకు అలవాటుగా మారిందన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ఇంటింటికి తిరిగి కూటమి నాయకులు ఫోటోలు వేసుకుని బాండ్లు పంపిణీ చేసారని, ఆ బాండ్లలో ఉన్న అంశాలను ఎవరైనా ప్రశ్నిస్తే, ప్రశ్నించిన వారిపై అరెస్టులు, అసత్య ప్రచారాలు,, కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయడం సర్వసాధారణమైందని విమర్శించారు. అన్నదాతకు ఎరువుల కొరత, పండించిన పంటకు మద్దతు ధర లేదన్నారు. పొగాకు రైతులను, మిర్చి రైతులను చంద్రబాబు చేసిన మోసం వారు జీవితంలో మరచిపోరన్నారు. రాష్ట్రంలోని రైతులను చంద్రబాబు అన్నివిధాలా నాశనం చేశారని,ఆర్బీకేలు లేవు,ఉచిత పంటల బీమా లేదని,రైతులకు సున్నా వడ్డీ పథకం లేదని ఆయన మండిపడ్డారు. కూటమి దౌర్జన్య పాలనకు చరమగీతం పాడాలంటే వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్ ను సీఎం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం "బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ " క్యూఆర్ కోడ్ ను ఇంచార్జి దద్దాల నారాయణ, నాయకులు ప్రజలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గంగసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి,షేక్ చాంద్ బాష, షేక్ నాయబ్ రసూల్,జొన్నలగడ్డ గోవిందయ్య,షేక్ గయాజ్, శ్రీరామ శ్రీనివాసులు, ఆవుల భాస్కర్ రెడ్డి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,ఎలిక అచ్చయ్య,షేక్ కాలేషా,వెలుతర్ల తిరుపతి రెడ్డి,బోడే వెంకటేశ్వరరెడ్డి, భూంపల్లి నాగార్జున రెడ్డి,రాగిపిండి సత్యంరెడ్డి,పుట్లూరి అంబారెడ్డి,పెయిల రమణయ్య,అరవ మాలకొండయ్య,మట్లే నారాయణ,చాతల రమణయ్య,కాకునూరి బాలకృష్ణ,నందిరెడ్డి సుబ్బారెడ్డి,కాకర్ల కృష్ణ, కాకర్ల శ్రీను, భూంపల్లి వెంకటేశ్వర్లు,దుద్దుకూరి వెంకటేశ్వర్లు,పరిశపోగుయోహాను,ఇండ్ల నందకిషోర్,పుట్లూరి బాల అంకయ్య, పిన్నిక నాగరాజు,రాగిపిండి అంకిరెడ్డి,భూంపల్లి బ్రహ్మరెడ్డి, వెలుతుర్ల అశోక్ రెడ్డి,రాగిపిండి తిరుపతి రెడ్డి,మాదాల రమణయ్య, పుట్లూరి రమణారెడ్డి,రాగిపిండి అంకయ్య,ఇండ్లూరి సాల్మన్,రావుల మాలకొండ్రురాయుడు,పుట్లూరి మహేంద్ర,నక్కా నాగేష్,భూంపల్లి రాజశేఖర్,దేవిరెడ్డి అంజమ్మ, దేవిరెడ్డి జయమ్మ,భూంపల్లి మల్లేశ్వరి,రాగిపిండి తిరుపతమ్మ,వెలుతుర్ల రోశమ్మ, వెలుతుర్ల ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు..




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)